5/12/2021

వాల్మీకి

— భారతీయ కవి, రామాయణ రచయిత

"వాల్మీకి" సంస్కృత సాహిత్యంలో పేరెన్నికగల కవి. రామాయణాన్ని వ్రాశాడు. ఈయన్ని సంస్కృత భాషకు ఆదికవిగా గుర్తిస్తారు. ఇతడే "శ్లోకమనే" ప్రక్రియను కనుగొన్నాడు. ప్రచేతసుని పుత్రుడు కాబట్టి అతడు "ప్రాచేతసుడు" అని కూడా ప్రసిద్ధం.

"వల్మీకము" (పుట్ట) నుండి వెలుపలికి వచ్చిన వారు కావున వాల్మీకి. మరామరా అని తపస్సుచేసిన వారు కావున మహర్షి, రాముడి జీవిత చరిత్రను రామాయణముగా మహాకావ్య రచన గావించినవాడిగా ఆదికవి అయ్యాడు. వాల్మీకి రామాయణంగా అందరికీ తెలిసిన యిల్మకంలో 23 వేల శ్లోకాలు 7 కాండాలుగా విభజించబడి ఉన్నాయి. ప్రసిద్ధ ఆంగ్ల రచన ఇలియాడ్ కన్నా ఇది నాలుగు రెట్లు పెద్దది.

"వాల్మీకి" తపస్సంపన్నత తరువాత ఆశ్రమవాసం చేయసాగారు. ఆశ్రమ ధర్మాలలో భాగంగా గంగానది తీరానికి సంధ్యకు రాగా. భరద్వాజుడనే శిష్యుడు అతని వస్త్రాలను తెస్తాడు. ~~మార్గంలో~~ తామస నది వద్దకు చేరుకుంటారు. తామస నది నిర్మలత్వాన్ని చూసి ఆ నదిలోనే స్నానం చేయాలని నిర్ణయించుకుంటాడు. స్నానానికి నదిలో దిగుతూ ఒక క్రౌంచ పక్షి జంటను సంగమించడం చూస్తాడు. చూసి పరవశానికి గురి అవుతాడు. అదే సమయంలో మగ పక్షి బాణంతో ఛేదించబడి చనిపోతుంది. భర్త చావును తట్టుకోలేక ఆడ క్రౌంచ పక్షి గట్టిగా అరుస్తూ చనిపోతుంది. ఈ సంఘటనను చూసి వాల్మీకి మనసు కరిగి శోకానికి లోనవుతాడు. ఈ సంఘటనకు కారణం ఎవరా అని చుట్టూ చూస్తాడు. దగ్గరలో ఒక బోయవాడు ధనుర్బాణాలతో కనిపిస్తాడు. వాల్మీకికి క్రోధం వస్తుంది. ఆ శోకంతో కూడుకున్న కోపంలో ఆ బోయవాడిని శపిస్తూ ఈ మాటలు అంటాడు:

మా నిషాద ప్రతిష్ఠాం త్వమగమః శాశ్వతీః సమాః ||
యత్క్రౌంచమిథునాదేకమవధీః కామమోహితం ||

ఈ విధంగా వాల్మీకి నోట అప్రయత్నంగా వచ్చినదే సంస్కృత సాహిత్యంలో వచ్చిన మొదటి శ్లోకం. అలా మొదలయినది "రామాయణ కావ్యం" సాంతం రాసేవరకూ సాగింది.

కాళిదాసు

"కాళిదాసు" ఒక సంస్కృత కవి, నాటక కర్త. "కవికుల గురువు" అన్న బిరుదు ఇతని యొక్క ప్రతిభాపాటవాలకు నిదర్శనం. గొప్ప శివ భక్తునిగా భావించబడే కాళిదాసు, తన యొక్క కావ్యములు, నాటకములు చాలావరకు హిందూ పురాణ, తత్త్వ సంబంధముగా రచించాడు. రఘువంశము, కుమార సంభవము, మేఘసందేశం అనే మూడు మహాకావ్యాలు, అభిజ్ఞాన శాకుంతలము, విక్రమోర్వశీయము, మాళవికాగ్నిమిత్రము అనే మూడు నాటకాలు ఈయన రచనల్లో పేరు గాంచినవి. కాళిదాసు అను పేరుకు అర్థం కాళి యొక్క దాసుడు. అభిజ్ఞాన శాకుంతలము అత్యంత ప్రాచుర్యము పొందిన నాటకము. అంతేగాక, ఆంగ్లములో, జర్మనులో అనువదించబడిన మొదటి కాళిదాసు రచన ఇది.

"కాళిదాసు" యొక్క జీవితకాలముపై పరస్పర విరుద్ధమైన అభిప్రాయములు చరిత్రకారులలో ఉన్నాయి. ఈ అభిప్రాయముల ప్రకారం కాళిదాసు అగ్నిమిత్రుడు, ~~అశోకుడు~~ రాజ్యపాలన గావించిన మధ్యకాలమందు యాదవ కులము లో జీవించినాడని వాదన. ఇది క్రీ.పూ. 1వ శతాబ్దము, 5వ శతాబ్ది మధ్య కాలము. కాళిదాసు విరచిత నాటకమగు మాళవికాగ్నిమిత్రములో కథానాయకుడు రెండవ శుంగ రాజైన అగ్నిమిత్రుడు. ఈ రాజు క్రీ.పూ.170 వ సంవత్సర ప్రాంతములో పరిపాలన గావించుటచే, ఆ కాలము కాళిదాసు జీవించిన కాలము అని ఒక వాదన. ఒక సంస్కృతకవి. కాళికాదేవిని కొలిచి ఆమె యొక్క వరప్రసాదమును పొందినందున ఇతనికి ఈ పేరు కలిగెను. ఇతడు మిక్కిలి ప్రసిద్ధుడు. కవిసమయము చక్కగా తెలిసినవాడు. ఉపమానోపమేయములను పోల్చి చెప్పుటయందు మిక్కిలి సమర్థుడు కాబట్టి ఇతడు చెప్పెడు ఉపమాలంకారము శ్లాఘింప దగినదిగా ఉండును. కనుకనే "ఉపమా కాళిదాసస్య" అను వచనము లోకమునందు ప్రసిద్ధముగా వాడబడుచున్నది. మరియు ఈ మహాకవి విక్రమార్కుని ఆస్థానములోని కవులలో ఒకడై ఉండెను.

"కాళిదాసు" కవితలో స్ఫురించే ఇంకొక విషయం ముఖ్యంగా పేర్కొనవలసినది యక్కడా కవి తన కావ్యాల్లో తనను గూర్చి ప్రస్తావించుకోలేదు.

* రఘువంశము
* కుమార సంభవము
* అభిజ్ఞాన శాకుంతలము
* విక్రమోర్వశీయము.

* सवर्णदीर्घ सन्धिः :-

అ, ఇ, ఉ, ఋ అచ్చులకు సవర్ణములైన అచ్చులు పరమైనప్పుడు అ కి ఆ, ఇ కి ఈ, ఉ కి ఊ అనే అచ్చులు పరమైనప్పుడు వాని దీర్ఘములు ఏకాదేశమగును.

1. रमानुजः - राम + अनुजः => सवर्णदीर्घ सन्धि
2. पितॄणम् - पितृ + ऋणम् => सवर्णदीर्घ सन्धि
3. महाहिः - महा + अहिः
4. तस्याज्ञा - तस्य + आज्ञा
5. तथागम - तथा + आगम
6. हरीच्छा - हरि + इच्छा
7. गौरीयम् - गौरी + इयम
8. कपीशः - कपि + ईशः
9. वाणीशः - वाणी + ईशः
10. गुरूपदेशः - गुरु + उपदेशः
11. साधूचुः - साधु + उचुः
12. धातॄणम् - धातृ + ऋणम्

16/12/2021

आर्यपादुक अभिषेकः

*. अन्विता मामिका माता दत्तं राज्यमिदं मम ।
तद्ददामि तवैवाहं (అనుభవించుము) भुङ्क्ष्व राज्यमकण्टकम् ॥

*. **कवि परिचयः** :- ఈ శ్లోకము ఆదికవి వాల్మీకి మహర్షి రచించిన శ్రీమద్ రామాయణ మందలి అయోధ్యాకాండలోనిది. ప్రస్తుత వాక్య భాగమునకు "आर्यपादुक अभिषेकः" అని పేరు. ఈ రాజ్యమును స్వీకరింపుమని కోరుచూ భరతుడు శ్రీరామునితో ఇట్లు పలికెను.

*. **भावः** :- ఓ రామా! మా తల్లి కైకేయి తృప్తి పొందినది. నాకు ఈ రాజ్యం ఇవ్వబడినది. ఆ రాజ్యమును నేను నీకు ఇచ్చుచున్నాను. ఈ నిష్కంటకమైన రాజ్యమును నీవు అనుభవింపు-ము.

*. अद्यार्य मुदिताः सन्तु सुहृदस्तेऽभिषेचने ।
अद्य भीताः पलायन्तां दुर्हृदस्ते दिशो दश ॥

*. **कवि परिचयः** :- ఈ శ్లోకము ఆదికవి వాల్మీకి మహర్షి రచించిన శ్రీమద్ రామాయణ మందలి అయోధ్యాకాండలోనిది. ప్రస్తుత వాక్య భాగమునకు "आर्यपादुक अभिषेकः" అని పేరు. ఈ రాజ్యమును స్వీకరింపుమని కోరుచూ భరతుడు శ్రీరామునితో ఇట్లు పలికెను.

*. **भावः** :- ఆర్యా! శ్రీరామచంద్రా! నీకు పట్టాభిషేకం జరగగా నీ మిత్రులందరూ సంతోషించెదరు. అదే సమయంలో నీ శత్రువులందరూ భయపడి దశదిశలకు పారిపోదురు గాక.

*. सत्यमेवानृशंसं च राजवृत्तं सनातनम् ।
तस्मात् सत्यात्मकं राज्यं सत्ये लोकः प्रतिष्ठितः ॥

*. **कवि परिचयः** ఈ శ్లోకము ఆదికవి వాల్మీకి మహర్షి రచించిన శ్రీమద్ రామాయణ మందలి అయోధ్యాకాండలోనిది. ప్రస్తుత వాక్య భాగమునకు "आर्यपादुक अभिषेकः" అని పేరు. ఈ రాజ్యమును స్వీకరింపుమని కోరుచూ భరతుడు శ్రీరామునితో ఇట్లు పలికెను.

*. **भावः** :- ఓ భరతా! పరంపరగా వచ్చు రాజధర్మము సత్యస్వరూపమే. ఇందులో క్రౌర్యమునకు చోటు లేదు. రాజు సత్యప్రవర్తనుడు అయినచో ప్రజలందరూ సత్యమార్గమునే అనుసరించెదరు. సత్యము మీదనే ఈ లోకమంతయూ ఆధారపడి ఉన్నది.

Scanned with OKEN Scanner

* सत्यमेवेश्वर लोके सत्यं पद्ममाश्रिताः सदा ।
सत्यमूलानि सर्वाणि सत्यान्नास्ति परं पदम् ॥

* <u>कवि परिचयः</u> :-

ఈ శ్లోకం ఆదికవి వాల్మీకి మహర్షి రచించిన శ్రీమద్ రామాయణ మందలి అయోధ్యా కాండలోనిది. ప్రస్తుత పాఠ్యభాగమునకు "आर्यपादुक अभिषेकः" అని పేరు. ఈ రాజ్యమును స్వీకరింపమని కోరుచూ భరతుడు శ్రీరాముని ఇట్లు పలికెను.

* <u>भावः</u> :-

ఓ భరతా! ఈ లోకంలో సత్యమే భగవత్ స్వరూపము. సంపదలన్నియూ ఎల్లప్పుడూ సత్యము మీదనే ఆధారపడి ఉండును. అన్నింటికీ సత్యమే మూలము. సత్యం కంటే శ్రేష్ఠమైనది మరియొకటి లేనే లేదు.

* दत्तमिष्टं हुतं चैव तप्तानि च तपांसि च ।
वेदाः सत्यप्रतिष्ठानस्मात् सत्यपरो भवेत् ॥

* <u>कवि परिचयः</u> :-

ఈ శ్లోకం ఆదికవి వాల్మీకి మహర్షి రచించిన శ్రీమద్ రామాయణ మందలి అయోధ్యా కాండలోనిది. ప్రస్తుత పాఠ్యభాగమునకు "आर्यपादुक अभिषेकः" అని పేరు. ఈ రాజ్యమును స్వీకరింపమని కోరుచూ భరతుడు శ్రీరామునితో ఇట్లు పలికెను.

* <u>भावः</u> :-

ఓ నాయనా! భరతా! ఇష్టపూర్వకంగా చేయబడిన దానములు, హోమములు, వ్రతములు, నాలుగు వేదాలు సత్యమునే పరమావధిగా కలిగి ఉన్నవి. అందువలన సత్యమును ఆశ్రయించువాడుగా ఉండవలెను.

* अधिरोहार्य पादाभ्यां पादुके हेमभूषिते ।
एते हि सर्वलोकस्य योगक्षेमं विधास्यतः ॥

* <u>कवि परिचयः</u> :-

ఈ శ్లోకం ఆదికవి వాల్మీకి మహర్షి రచించిన శ్రీమద్ రామాయణ మందలి అయోధ్యా కాండలోనిది. ప్రస్తుత పాఠ్యభాగమునకు "आर्यपादुक अभिषेकः" అని పేరు. ఈ రాజ్యమును స్వీకరింపమని కోరుచూ భరతుడు శ్రీరామునితో ఇట్లు పలికెను.

* <u>भावः</u> :- పూజ్యుడా! రామచంద్రా! నీ రెండు పాదములతో బంగారము వంటి వైన ఈ పాదుకలను అధిరోహించవలయును. పాదుకలైన ఈ పాదుకలు లోకమంతటికీ యోగక్షేమములను కలుగ చేయగలవు.

* गुण सन्धि - ए, ओ, अर्

(1) तवेव = तव + इव = अ+इ = ए
(2) महेशः = महा + ईशः = अ+ई = ए
(3) नवोदयः = नव + उदयः = अ+उ = ओ
(4) महोत्सवः = महा + उत्सवः = अ+उ = ओ
(5) वसन्तर्तुः = वसन्त + ऋतुः = अ + ऋ = अर्

* Examples :
(1) वैद्योक्तम् = वैद्या + उक्तम्
(2) कर्मैवृशम् = कर्म + वृशम्
(3) कृशोदरि = कृश + उदरि
(4) महोत्पलम् = महा + उत्पलम्
(5) प्रत्युपकारः = प्रति + उपकारः ⇒ यणादेश

⇒ वृद्धि सन्धि - ए, ऐ, ओ, औ
1) तथैव = तथा + एव
2) परमैश्वर्यम् = परम + ऐश्वर्यम्
3) धनौदनम् = धन + ओदनम्
4) दिव्यौषधम् = दिव्य + औषधम्

⇒ यणादेश सन्धि - य, व, र, ल
1) इत्यत्र = इति + अत्र
2) इत्याह: = इति + आह:
3) दध्येवं = दधि + एवं
4) गुर्वाज्ञा = गुरु + आज्ञा
5) साध्विति = साधु + इति
6) अन्विति = अनु + इति
7) धात्वंशः = धातु + अंश

⇒ अयवायाव सन्धि :- ए, ऐ, ओ, औ
अय् आय् अव् आव्
1) हरये = हरि + ए (or) हरे + ए = ए+ए = अय
2) भवति = भो + अति = ओ + अ = अव्
3) गायक: = गै + अकः = ऐ + अ = आय्
4) तावत्रः = तौ + अत्रः = औ + अ = आव्
5) पावकः = पौ + अकः = औ + अ = आव्
6) द्वाविमौ = द्वौ + इमौ =

Investigation/research

वेदाः सत्यप्रतिष्ठितास्मात् सत्यपरो भवेत्
इदं यत् तपांसि च ।
वेदाः सत्यप्रतिष्ठितास्मात् भवेत् ।
यथा पादुकं योगक्षेमं
सर्वलोकस्य
विधास्यतः ॥

ए, ऐ, ओ, औ లు అచ్చులు వచ్చినప్పుడు క్రమముగా अय, आय, अव, आव లు వచ్చును.

7) नशानु भौ - नशौ + उभौ

8) द्वावेतौ - द्वौ + एतौ

27/12/21

२. यक्षप्रश्नः

- वेदव्यास महर्षि
- वनपर्वम् - 313 - अध्यायः

व्यासं वसिष्ठनप्तारं शक्तेः पौत्रमकल्मषम् ।
पराशरात्मजं वन्दे शुकतातं तपोनिधिम् ॥

* वेदव्यास रचनः :-

(1) महाभारतम्
(2) ब्रह्मसूत्राणि
(3) अष्टदशपुराणानि
(4) उपपुराणानि
(5) महाभागवतम्

→ पञ्चमवेदं

वसिष्ठस्य
↓
शक्तिः
↓
पराशरः
↓
व्यासः
↓
शुकस्य

⇒ सत्यवती × पराशरः → पुत्रः → व्यासः

व्यासः → कृष्णः
↓
यमुना नदी - तट
कृष्णः - द्वैपायनः

* पतञ्जलि - कविः
रचनः - योगशास्त्रम्

शब्दः :-

1) अकारान्तः पुल्लिङ्गः "देव" शब्दः :

ए.व	द्वि.व	ब.व	विभक्तिः
देवः	देवौ	देवाः	प्रथमा विभक्ति
देवम्	देवौ	देवान्	द्वितिया "
देवेन	देवाभ्याम्	देवैः	तृतिया "
देवाय	देवाभ्याम्	देवेभ्यः	चतुर्थि "
देवात्	देवाभ्याम्	देवेभ्यः	पञ्चमि "
देवस्य	देवयोः	देवानाम्	षष्ठी "
देवे	देवयोः	देवेषु	सप्तमी "
हे देव	हे देवौ	हे देवाः	स. प्रथमा "

2) इकारान्तः पुल्लिङ्गः "कवि" शब्दः

ए.व	द्वि.व	ब.व	विभक्तिः
कवि	कवी	कवयः	प्रथमा विभक्तिः
कविम्	कवी	कवीन्	द्वितिया "
कविना	कविभ्याम्	कविभिः	तृतिया "
कवये	कविभ्याम्	कविभिः	चतुर्थि "
कवेः	कविभ्याम्	कविभ्यः	पञ्चमि "
कवेः	कव्योः	कवीनाम्	षष्ठी "
कवौ	कव्योः	कविषु	सप्तमी "
हे कवे	हे कवी	हे कवयः	सं. प्रथमा "

3) ओकारान्तः पुंलिङ्गः "गो" शब्दः

ए.व	द्वि.व	ब.व	विभक्तिः
गौः	गावौ	गावः	प्रथमा विभक्तिः
गाम्	गावौ	गाः	द्वितिया "
गवा	गोभ्याम्	गोभिः	तृतिया "
गवे	गोभ्याम्	गोभ्यः	चतुर्थि "
गोः	गोभ्याम्	गोभ्यः	पञ्चमि "
गोः	गवोः	गवाम्	षष्ठी "
गवि	गवोः	गोषु	सप्तमी "
हे गौः	हे गावौ	हे गावः	स. प्रथमा "

4) अकारान्तः स्त्रीलिङ्गः "रमा" शब्दः

ए.व	द्वि.व	ब.व	विभक्तिः
रमा	रमे	रमाः	प्रथमा विभक्तिः
रमाम्	रमे	रमाः	द्वितिया "
रमया	रमाभ्याम्	रमाभिः	तृतिया "
रमायै	रमाभ्याम्	रमाभ्यः	चतुर्थि "
रमायाः	रमाभ्याम्	रमाभ्यः	पञ्चमि "
रमायाः	रमयोः	रमाणाम्	षष्ठी "
रमायाम्	रमयोः	रमासु	सप्तमी "
हे रमा	हे रमे	हे रमाः	सं. प्रथमा "

5) उकारान्तः पुंलिङ्गः "भानु" शब्दः ।

ए.व	द्वि.व	ब.व	विभक्तिः
भानुः	भानू	भानवः	प्रथमा विभक्तिः
भानुम्	भानू	भानून्	द्वितिया "
भानुना	भानुभ्याम्	भानुभिः	तृतिया "
भानवे	भानुभ्याम्	भानुभ्यः	चतुर्थि "
भानोः	भानुभ्याम्	भानुभ्यः	पञ्चमि "
भानोः	भान्वोः	भानूनाम्	षष्ठी "
भानौ	भान्वोः	भानुषु	सप्तमी "
हे भानो	हे भानु	हे भानवः	सं. प्रथमा "

6) ऋकारान्तः पुंलिङ्गः "पितृ" शब्दः ।

ए.व	द्वि.व	ब.व	विभक्तिः
पिता	पितरौ	पितरः	प्रथमा विभक्तिः
पितरम्	पितरौ	पितॄन्	द्वितिया विभक्तिः
पित्रा	पितृभ्याम्	पितृभ्यः	तृतिया "
पित्रे	पितृभ्याम्	पितृभ्यः	चतुर्थि "
पितुः	पितृभ्याम्	पितृभ्यः	पञ्चमि "
पितुः	पित्रोः	पितृपाम्	षष्ठी "
पितरि	पित्रोः	पितृषु	सप्तमी "
हे पितः	हे पितरौ	हे पितरः	सं. प्रथम "

7) ऋकारान्तः पुंलिङ्गः "धातृ" शब्दः।

ए.व	द्वि.व	ब.व	विभक्तिः
धाता	धातारौ	धातारः	प्रथमा विभक्तिः
धातारम्	धातारौ	धातॄन्	द्वितिया "
धात्रा	धातृभ्याम्	धातृभिः	तृतिया "
धात्रे	धातृभ्याम्	धातृभ्यः	चतुर्थी "
धातुः	धातृभ्याम्	धातृभ्यः	पञ्चमी "
धातुः	धात्रोः	धातॄणाम्	षष्ठी "
धातरि	धात्रोः	धातृषु	सप्तमी "
हे धातः	हे धातारौ	हे धातारः	सं. प्रथमा "

8) इकारान्तः पुल्लिङ्गो "मति" शब्दः

ए.व	द्वि.व	ब.व	विभक्तिः
मतिः	मती	मतयः	प्रथमा विभक्तिः
मतिम्	मती	मतीः	द्वितिया "
मत्या	मतिभ्याम्	मतिभिः	तृतिया "
मत्यै, मतये	मतिभ्याम्	मतिभ्यः	चतुर्थी "
मत्या, मतेः	मतिभ्याम्	मतिभ्यः	पञ्चमी "
मत्या, मतेः	मत्योः	मतीनाम्	षष्ठी "
मत्याम्, मतौ	मत्योः	मतिषु	सप्तमी "
हे मते	हे मती	हे मतयः	स. प्रथमा "

२. यक्ष प्रश्नाः

- वेदव्यास महर्षि

1) माता गुरुतरा भूमेः खात् पितोच्चतरस्तथा ।
मनः शीघ्रतरं वातात् चिन्ता बहुतरी तृणात् ॥

* **कवि परिचयः** :-

ఈ శ్లోకము వేదవ్యాస మహర్షి రచించిన మహాభారత మందలి వనపర్వంలోని 313 అధ్యాయ అధ్యాయము నుండి గ్రహించబడినది. ప్రస్తుత పాఠ్యభాగమునకు यक्ष प्रश्नाः అని పేరు. సరస్సులోని నీటిని త్రాగటానికై వచ్చిన ధర్మరాజు ఒకడు యక్షుడు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చును.

* **भावः** :-

భూమి కంటే బరువైనది [సహనం] తల్లి. ఆకాశం కంటే ఉన్నతమైన వాడు తండ్రి. గాలి కంటే వేగవంతమైనది మనసు. గడ్డి కంటే గొప్పది విచారం [బాధ] అని ధర్మరాజు యక్షుని ప్రశ్నలకు సమాధానములు చెప్పెను.

2) सार्थः प्रवसतो मित्रं भार्या मित्रं गृहे सतः ।
आतुरस्य भिषङ् मित्रं दानं मित्रं मरिष्यतः ॥

* **कवि परिचयः** :-

ఈ శ్లోకము వేదవ్యాస మహర్షి రచించిన మహాభారత మందలి వనపర్వంలోని 313 అధ్యాయ అధ్యాయం నుండి గ్రహించబడిన -ది. ప్రస్తుత పాఠ్యభాగమునకు यक्ष प्रश्नाः అని పేరు. సరస్సులోని నీటిని త్రాగటానికై వచ్చిన ధర్మరాజు ఒకడు యక్షుడు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చును.

* **भावः** :-

ప్రయాణం చేయువానికి తోటి ప్రయాణికుడే మిత్రుడు. ఇంటిలోనున్న వానికి భార్యనే స్నేహితురాలు. రోగికి వైద్యుడే మిత్రుడు. మరణించబోవువానికి చేసిన దానమే మిత్రము, అని ధర్మరాజు యక్షుని ప్రశ్నలకు సమాధానములను చెప్పెను.

3) धन्यानामुत्तमं दाक्ष्यं धनानामुत्तमं श्रुतम् ।
लाभानाम् श्रेयः आरोग्यं सुखानां तुष्टिरुत्तमा ॥

कवि परिचय :

ఈ శ్లోకము "వేదవ్యాస" మహర్షి రచించిన మహాభారతమందలి వనపర్వంలోని 313 అధ్యాయం నుండి గ్రహించబడినది. ప్రస్తుత పాఠ్య భాగమునకు "यक्षप्रश्नाः" [యక్షప్రశ్నలు] అని పేరు. సరస్సులోని

నీటిని తాగటానికై వచ్చిన ధర్మరాజు అక్కడ యక్షుడు అడిగిన ప్రశ్నలకు సమాధానము ఇచ్చును.

భావం: ధన్యులు అవ్వవలసిన వారిలో ఉండవలసిన ఉత్తమ గుణము కార్యసామర్థ్యం. ధనములలో వేద జ్ఞానము ఉత్తమమైన ధనము. లాభాలలో ఆరోగ్యమే ఉత్తమ లాభము. సుఖాలలో తృప్తి ఉత్తమమైనది.

4. मानं हित्वा प्रियो भवति क्रोधं हित्वा न शोचति।
कामं हित्वार्थवान् भवति लोभं हित्वा सुखी भवेत्॥

కవి పరిచయం: ఈ శ్లోకము "వేదవ్యాస" మహర్షి రచించిన మహాభారత మందలి వనపర్వంలోని 313 అధ్యాయం నుండి గ్రహింపబడినది. ప్రస్తుత పాఠ్యభాగమునకు "यक्षप्रश्ना:" [యక్షప్రశ్న:] అని పేరు. సరస్సులోని నీటిని తాగటానికై వచ్చిన ధర్మరాజు అక్కడ యక్షుడు అడిగిన ప్రశ్నలకు సమాధానము ఇచ్చును.

భావం: గర్వమును విడిచుట వలన అందరికి ఇష్టుడగును. కోపము విడిచినచో దుఃఖము పొందడు. కోరికలను వదిలి పెట్టినచో ధనవంతుడు అగును. లోభము విడిచినచో సుఖమంతుడు అగును. అని ధర్మరాజు యక్షుని ప్రశ్నకు సమాధానాన్ని ఇచ్చెను.

(5) तप: स्वधर्मवर्तित्वं मनसो दमनं दम:।
क्षमा द्वन्द्वसहिष्णुत्वं ह्रीरकार्यनिवर्तनम्॥

కవి పరిచయం: ఈ శ్లోకము "వేదవ్యాస" మహర్షి రచించిన మహాభారత మందలి వనపర్వంలోని 313 అధ్యాయం నుండి గ్రహింపబడినది. ప్రస్తుత పాఠ్యభాగమునకు "यक्षप्रश्ना:" [యక్షప్రశ్న:] అని పేరు. సరస్సులోని నీటిని తాగటానికై వచ్చిన ధర్మరాజు అక్కడ యక్షుడు అడిగిన ప్రశ్నలకు సమాధానము ఇచ్చును.

భావం: తన ధర్మము నందు తాను ఆచరించడమే తపస్సు. మనస్సులో నిరంతరముగా పుట్టెడు కోరికలను అణుచుకొనుట దమనము. శీతోష్ణములు, సుఖదుఃఖాల వంటి ద్వంద్వములను సహించగలగటమే క్షమ. చెడు పనుల నుండి మరలుటయే సిగ్గు అని ధర్మరాజు యక్షుని ప్రశ్నలకు సమాధానములు చెప్పెను.

6. स्वधर्मे स्थिरता स्थैर्यं धैर्यमिन्द्रियनिग्रहः ।
स्नानं मनोमलत्यागो दानं वै भूतरक्षणम् ॥

कवि परिचयः :-

ఈ శ్లోకము "వేదవ్యాస" మహర్షి రచించిన మహాభారత మందలి వనపర్వంలోని 313 అధ్యాయము నుండి గ్రహింపబడినది. ప్రస్తుత పాఠ్యభాగమునకు "यक्षप्रश्ना": [యక్షప్రశ్నః] అని పేరు. సరస్సులోని నీటిని త్రాగటానికై వచ్చిన ధర్మరాజు అక్కడ యక్షుడు అడిగిన ప్రశ్నలకు సమాధానము ఇచ్చును.

भावः :-

తన ధర్మమునందుంటూ నిలబడుటయే స్థిరత్వము. ఇంద్రియముల ఆరాటమును నిగ్రహించుకొనుటయే ధైర్యము. మనస్సులోని చెడు కోరికలను విడుచుటయే స్నానము. ప్రాణులను రక్షించుటయే దానము.

*. समासः -

①. द्वन्द्व समास

1) इतरेतर द्वन्द्व समास :-

*. रामकृष्णौ - रामः च कृष्णः च
*. रामलक्ष्मणौ - रामः च लक्ष्मणः च
*. भीमार्जुनौ - भीमः च अर्जुनः च
*. पत्रपुष्पफलानि - पत्रं च पुष्पं च फलानि

2) समाहार द्वन्द्व समास :-

*. पाणिपादम् - पाणी च पादौ च
*. मार्दङ्गिकपाणविकम् - मार्दङ्गिकाश्च पाणविकाश्च
*. रथिकाश्वारोहम् - रथिकश्च अश्वारोहा श्च
*. शीतोष्णम् - शीतं च उष्णं च

most imp ** 3) एक शेष द्वन्द्व समास :-

*. पितरौ - माता च पिता श्च
*. श्वशुरौ - श्वश्रूः च श्वशुर श्च
*. दम्पती - जया च पति श्च
*. शिवौ - शिव च शिवा श्च

II. द्विगु समासः :-

* पंचगवम् - पञ्चनां गवां समाहारः
* त्रिलोकम् - त्रयानां लोकानां समाहारः
* त्रिभुवनम् - त्रयानां भुवनानां समाहारः
* नवरात्रम् - नवानां रात्रीनां समाहारः
* पञ्चरात्रम् - पञ्चानां रात्रीनां समाहारः
* पञ्चवटी - पञ्चनां वटनां समाहारः
* षाण्मातुरः - षण्णं मातृणं अपत्यं पुमान्
* सप्तर्षय - सप्त च ते ऋषय च

III. तत्पुरुष समासः :-

① प्रथमा तत्पुरुष समासः :- words are Adjectives. ఉ, ను, యొక్క, లో, లోపల

1. अर्धपिप्पली - अर्धं पिप्पल्याः
2. पूर्वकायः - पूर्वं कायस्य
3. अर्धर्चम् - ऋचः अर्धम्
4. उत्तरकायः - उत्तरं कायस्य

② द्वितिया तत्पुरुष समासः :-

1. कृष्णाश्रितः - कृष्णं श्रितः
2. अन्नबुभुक्षुः - अन्नं बुभुक्षुः
3. ग्रामगतः - ग्रामं गतः

③ तृतिया तत्पुरुष समासः :- చేత, చే, తోడ, తో, లో

1. शङ्कुला खण्डः - शङ्कुलाया खण्डः
2. धन्यार्थः - धन्येन अर्थः
3. मासावरः - मासेन अवरः
4. मासपूर्वः - मासेन पूर्वः
5. विद्यानिपुणः - विद्यया निपुणः
6. पितृसदृशाः - पित्रा सदृशाः
7. हरित्रातः - हरिणा त्रातः
8. दध्योधनः - दध्ना ओधनः

④ चतुर्थी तत्पुरुष समासः :- కొఱకు, కు

1. यूपदारू - यूपाय दारू
2. कुण्डल हिरण्यम् (కొరకు, కును) - कुण्डलाय हिरण्यम्
3. गुरुदक्षिणा - गुरवे दक्षिणा
4. भूतबलिः - भूतेभ्यो बलिः
5. गोसुखम् - गवे सुखम्
6. गोरक्षितम् - गवे रक्षितम्

* लघुप्रश्नाः :-

1. श्रीरामः कीदृशं भरतं ददर्श ?

(उ.) श्रीरामः जटिलं चीरवसनं प्राञ्जलिं भुवि पतितं युगान्ते भास्करमिव दुर्दर्शं भरतं ददर्श।

2. श्रीरामः भरतं वीक्ष्य किमकरोत् ?

(उ.) श्रीरामः भरतं वीक्ष्य बाहुना परिगृह्य मूर्ध्नि आघ्राय परिष्वज्य अङ्के समारोपयत्।

3. श्रीरामः भरतं किं पप्रच्छ ?

(उ.) जीवितं पितरं परित्यज्य कथं त्वं अरण्यमागतः इति श्रीरामः भरतं प्रपच्छ।

4. श्रीरामः पितृमरणवार्तां निशम्य किं अकरोत् ?

(उ.) श्रीरामः पितृमरणवार्तां निशम्य गतचेतनः बभूव। ततः मन्दाकिन्यां स्नात्वा राज्ञे उदकं सिषिचुः।

5. भरतः श्रीरामं किं अभ्यर्थितवान् ?

(उ.) भरतः श्रीरामं हेमाभूषिते पादुके अधिरोह इति अभ्यर्थितवान्।

6. अपूर्णमनोरथः भरतः किं अकरोत् ?

(उ.) अपूर्णमनोरथः भरतः नन्दिग्रामं आगत्य आर्यपादुके अभिषिच्य राज्यं पादुकयोरधीनं अकरोत्।

⑤ पञ्चमी तत्पुरुष समासः :-

1. सिंहभयम् :- सिंहात् भयम्
2. वृश्चिकाभीः :- वृश्चिकात् भीः
3. व्याघ्रभीतः :- व्याघ्रात् भीतः
4. सुखापेतः :- सुखात् अपेतः
5. चोरभयम् :- चोरात् भयम्
6. अश्वपतितः :- अश्वात् पतितः

⑥ षष्ठी तत्पुरुष समासः :-

1. कृष्णभक्तः :- कृष्णस्य भक्तः
2. राजपुरुषः :- राज्ञः पुरुषः
3. देवपूजकः :- देवानां पूजकः
4. वृक्षमूलम् :- वृक्षस्य मूलम्
5. मिथिलानाथः :- मिथिलायाः नाथः
6. सीतापतिः :- सीतायाः पतिः
7. राजदूतः :- राज्ञः दूतः

निबन्धप्रश्नाः

1. "आर्यपादुकाभिषेकः" पाठ्यभागानुसारं सत्यस्य महिमानं विवृणुत।

2. "आर्यपादुकाभिषेकः", इति शीर्षिकायाः औचित्यं प्रतिपादयत

3. आर्यपादुकाभिषेकपाठ्यभागस्य सारांशं लिखत।

* कविपरिचयः :-

"आर्यपादुकाभिषेकः" అను పాఠ్యభాగము ఆదికావ్యముగా ప్రసిద్ధమైన శ్రీమద్రామాయణములోనిది. "वन्दे वाल्मीकिकोकिलम्" మధురమైన అక్షరములుగల రామ నామమును మరింత మధురముగా పలుకు వాల్మీకి కోకిలకు నమస్కారము అని నిత్యము మనమొకట స్తుతులను అందుకొనుచున్న వాల్మీకి మహర్షి, ఈ రామాయణమును రచించెను. ఏడు కాండలతో 24 వేల శ్లోకములతో కూడిన ఈ కావ్యమునందు ప్రతివేయి శ్లోకముల ఆరంభమునందు క్రమముగా ఒక్కొకటి గాయత్రీ మంత్రాక్షరము కూర్చబడినది. "यावत्स्थास्यन्ति गिरयः" ఈ భూమిపై నదులు, పర్వతములున్నంత వరకు రామాయణ కథ లోకములో ఉండగలదని మహాత్ముల వచనము. "आर्यपादुकाभिषेकः" అను ప్రస్తుత పాఠ్యభాగము రామాయణములోని అయోధ్యాకాండలోని 100వ సర్గనుండి 115వ సర్గ వరకు గల కొన్ని శ్లోకముల సంకలనము. రామపాదుకలు రాజసింహాసనమున అభిషేకమును పొందుట ఇందలి ప్రధాన విషయము.

* पूर्वकथा :-

తండ్రియగు దశరథుని సత్యవంతుని చేయుటకై శ్రీరాముడు సీతాలక్ష్మణులు వెంటరాగా అడవికి వెళ్ళి 14 సం॥ల వనవాస దీక్షను ఆరంభించెను. రామవియోగ దుఃఖముచే దశరథుడు మరణించెను. అయోధ్యకు వచ్చిన భరతుడు తండ్రికి అగ్ని సంస్కారములను చేసి తాను రాజ్యమును స్వీకరించక రాముని తిరిగి అయోధ్యకు తీసుకువచ్చుటకై అడవికి వెళ్ళెను. ప్రస్తుత పాఠ్యభాగము ఈ సందర్భములో ప్రారంభమయ్యెను.

* श्रीरामभरतयोः समागमः - श्रीरामस्य प्रश्नाः :-

భరతుడు నారవస్త్రములు ధరించి జటాధారియై అడవికి వచ్చి శ్రీరాముని చూచిన వెంటనే భూమిపై నేలబడి నమస్కరించెను. ప్రళయకాలమునందలి సూర్యుని వలె తేజోవిహీనుడై కృశించియున్న భరతుని ఎట్టకేలకు శ్రీరాముడు గుర్తించెను. అతనిని తన చేతులలోనికి తీసుకొని ఆదరముతో

Scanned with OKEN Scanner

"నాయనా! భరతా! తండ్రిగారెక్కడ? నీవు అరణ్యమునకు వచ్చితివే -మి? ఆయన జీవించియుండగా నీవు అరణ్యమునకు రాదగదు కదా! మహారాజు కుశలమే కదా! ఒక వేళ ఆయన దుఃఖభారముచే మరణించలేదు కదా!" "नहि तं जीवतस्तस्य वनमागन्तु मर्हसि" అని ప్రశ్నించెను.

* भरतस्य प्रतिवचनम् - पित्रे रामकृता उदकक्रिया :-

అప్పుడు భరతుడు "ఓ రామా! నీవు సీతాలక్ష్మణులతో అడవికి వెళ్ళగా తండ్రి దశరథుడు దుఃఖమును భరించలేక స్వర్గస్థుడయ్యెను. "दुःखशोकाभिभूतस्तु राजा त्रिदिवमभ्यगात्" శత్రుఘ్నునితో కలసి నేను తండ్రికి ఉదక క్రియలను చేసితిని నీవు కూడా తండ్రికి తర్పణములను చేయుమని పలికెను.

ఆ మాటలువిన్న శ్రీరాముడు నిశ్చేష్టుడయ్యెను. కొంత సమయము తరువాత తేరుకొని సుమంత్రుని చేయూతతో గంగానదికి వెళ్ళి తండ్రికి జలతర్పణము చేసెను. తరువాత రేగుపండ్లతో కలిపిన గారపిండి ముద్దలను దర్భలపై ఉంచి "మహారాజా! మానవుడు తాను తినెడి ఆహారమునే దేవతలకు సమర్పించును గదా! "यदन्नः पुरुषो भवति तदन्नास्तस्य देवताः" అందువలన దీనిని స్వీకరింపుమని పలికి తండ్రికి ఉత్తర క్రియలను చేసెను. తరువాత సోదరులందరు ఆశ్రమములో తండ్రిని గూర్చిన ఆలోచనలతో రాత్రిని గడిపిరి.

* राज्यग्रहणाय भरतकृत प्रार्थना :-

తెల్లవారిన తరువాత సోదరులందరు స్నానము చేసి ఒకచోట కూర్చుండగా భరతుడు శ్రీరామునితో "ఆర్యా! తల్లి ద్వారా నాకు లభించిన రాజ్యమును నీకే సమర్పించెదను. నిష్కంటకముగా అనుభవింపుము. तद्ददामि तवैवाहं भुङ्क्ष्व राज्यमकण्टकम्! నీవు పట్టాభిషిక్తుడవైనచో హితులు సంతోషించెదరు. శత్రువులు భయముతో దిక్కులకు పారిపోయెదరు. ఓ రామా! నాకు మరియు తల్లియగు కైకకు వచ్చిన కళంకమును పోగొట్టి తండ్రికి లోకనింద నుండి విముక్తిని కల్గించుము. నీకు తలవంచి నమస్కరించుచున్నాను. నాయందు, బంధువులు మరియు ప్రాణులయందు దయచూపుము అని ప్రార్థించెను.

* सत्यवैशिष्ट्यविषये श्रीरामवचनानि :-

ఆ విధముగా ప్రార్థించుచున్న సోదరుడగు భరతుని కౌగిలించి శ్రీరాముడు ఓదార్పుగా ఇట్లు పలికెను. "భరతా! కైకేయిని వివాహము చేసుకొను సమయములో

మన తండ్రి దశరథుడు కన్యాశుల్కముగా ఆమె తండ్రికి రాజ్యమును సమర్పించెను. ఇదిగాక దేవాసుర సంగ్రామములో కైకేయీమాత చేసిన సహాయమునకు గాను నీకు రాజ్యము, నాకు వనవాసము -ను రెండు వరములను మన తండ్రి దశరథుడు ఆమెకు అనుగ్రహించెను. ఆ విధముగా తండ్రి ఆదేశముచే నేను అరణ్యమునకు వచ్చితిని. నీవు కూడా పట్టాభిషేకము చేసుకొని తండ్రిని సత్యవాదిగా చేయుము'.

'ఓ భరతా! రాజధర్మము సత్యస్వరూపము. పరంపరగా వచ్చు రాజచరిత్ర అంతయూ సత్యము యొక్క రూపమే. ఈ లోకములో సత్యమే భగవత్ స్వరూపము. "सत्यमेवेश्वरो लोके" సంపదలన్నియు ఎల్లప్పుడూ సత్యము మీదనే ఆధారపడియుండును. అన్నింటికీ సత్యమే మూలము. సత్యముకంటే శ్రేష్ఠమైనది మరొకటి లేనేలేదు. "सत्यमूलानि सर्वाणि सत्यान्नास्ति परं पदम्।" రాజు సత్యప్రవర్తనుడైనచో ప్రజలందరూ సత్యమార్గమునే అనుసరించెదరు. ఎందుకనగా సత్యము మీదనే ఈ లోకమంతయూ ఆధారపడియున్నది. ఓ సోదరా! శ్రద్ధాపూర్వకంగా చేయబడిన దానములు, హోమములు, వ్రతములు, నాలుగు వేదాలు, సత్యమునే పరమావధిగా కలిగియున్నవి. అందువలన సత్యమునే ఆశ్రయించవలెను.

నేను సత్యమునకు కట్టుబడియున్నాను. తండ్రిమాటను నేనెన్నడు జవదాటగలను. నీవు కూడా తండ్రి మాటప్రకారము అభిషేకము చేసుకొని తండ్రిని సత్యవాదిగా చేయుము" అని పలికెను.

*. आर्यपादुकाभिषेकः :-

సూర్యసమతేజుడైన శ్రీరాముడు ఇట్లు పలుకగా ఆయన నిశ్చయమును గ్రహించిన భరతుడు "ఓ పూజ్యుడా! శ్రీరామచంద్రా! నీ రెండు పాదములతో ఈ పాదుకలను అధిరోహించుము. ఈ పాదుకలే లోకమంతటికీ యోగక్షేమములను కలుగజేయగలవు. "एते हि सर्वलोकस्य योगक्षेमं विधास्यतः" అని పలికెను. అప్పుడు భరతుని కోరికను మన్నించిన శ్రీరాముడు పాదుకలను అధిరోహించి వాటిని భరతునకు ఇచ్చివేసెను. భరతుడు ఆ పాదుకలను శిరస్సుపై ధరించి శత్రుఘ్నునితో కూడుకొని నంది గ్రామమునకు వెళ్లెను. పిమ్మట ఆ పాదుకలకు పట్టాభిషేకము చేసి వింజామరలతో వీచి ఛత్రము పట్టెను. రాజ్యమును శ్రీరాము పాదుకలకే సమర్పించెను.

* उपसंहारः :-

ఈ పాఠ్యభాగము భరతుని భ్రాతృభక్తి, రాముని సత్యపాలనము. అతడు చెప్పిన సత్య వైశిష్ట్యము మనకెంతో అనుసరించదగినది. చివరగా రాము పాదుకలకు అభిషేకము జరుగుటచే ఈ పాఠమునకు "आर्यपादुकाभिषेकः" అను పేరు అన్ని విధములుగా సార్థకమైనది.

---

7. सप्तमी तत्पुरुष समास :-

* अक्षशौण्डः :- अक्षेषु शौण्डः
* कर्मकुशलः :- कर्मणि कुशलः
* ईश्वराधीनम् :- ईश्वरे आधीनम्
* आतपशुष्कः :- आतपे शुष्कः
* कार्यदक्षः :- कार्ये दक्षः
* आश्रमवास :- आश्रमे वासः
* स्थालीपक्व :- स्थाल्यां पक्वः

8. नञ् तत्पुरुष समास :-

* अज्ञानम् :- न ज्ञानम्
* अनश्व :- न अश्वः
* अधर्मः :- न धर्मः
* अनुदार :- न उदारः
* अपरिग्रहः :- न परिग्रहः
* अनिच्छा :- न इच्छा

सन्दर्भवाक्यानि

1. नहित्वं जीवतस्तस्य वनमागन्तुमर्हसि ।

*** परिचयः :-** ఈ సందర్భవాక్యము ఆదికవి వాల్మీకి మహర్షి రచించిన శ్రీమద్రామాయణ మహాకావ్యము నందలి అయోధ్యాకాండలోనిది. ప్రస్తుత పాఠ్యభాగమునకు "आपपादुकाभिषेकः" అని పేరు.

*** सन्दर्भः :-** తండ్రి మాటపై వనవాసదీక్షను ఆరంభించిన శ్రీరాముని అయోధ్యకు తిరిగి తీసుకొని వెళ్ళు ప్రయత్నములో భరతుడు అరణ్యమునకు వచ్చెను. ఆ సందర్భమున భరతుని ప్రేమతో చేరదీసి తండ్రియైన దశరథుని యొక్క కుశలమడుగుచున్న శ్రీరాముడు భరతునితో ఇట్లు పలికెను.

*** भावः :-** అతడు జీవించియుండగా నీవు వనమునకు రాదగవు.

*** विवरणम् :-** నాయనా! భరతా! తండ్రిగారెట్లున్నారు? నీవు ఆయనకు సేవలు చేయవలసియుండగా అరణ్యమునకెందుకు వచ్చితివి? ఆయనను విడిచి నీవిట్లు రాకూడదు గదా! అని శ్రీరాముని మాటలు భావము.

---

2. दुःखशोकाभिभूतस्तु राजा त्रिदिवमभ्यगात् ।

*** परिचयः :-** ఈ సందర్భవాక్యము ఆదికవి వాల్మీకి మహర్షి రచించిన శ్రీమద్రామాయణ మహాకావ్యము నందలి అయోధ్యాకాండలోనిది. ప్రస్తుత పాఠ్యభాగమునకు आपपादुकाभिषेकः అని పేరు.

*** सन्दर्भः :-** తండ్రి మాటపై వనవాసదీక్షను ఆరంభించిన శ్రీరాముని అయోధ్యకు తిరిగి తీసుకొని వెళ్ళు ప్రయత్నములో భరతుడు శ్రీరాముని వద్దకు వచ్చెను. భరతుని ప్రేమతో చేరదీసిన శ్రీరాముడు తండ్రి కుశలమును గూర్చి ప్రశ్నించెను. ఆ సందర్భమున తండ్రి విషయమై భరతుడు శ్రీరామునితో ఇట్లు చెప్పెను.

*** भावः :-** దుఃఖము శోకములతో కూడుకొన్న రాజు స్వర్గస్థుడయ్యెను.

*** विवरणम् :-** శ్రీరాముడు సీతాదేవితోను, లక్ష్మణునితోను కలిసి అయోధ్య విడిచి అడవులకు బయలుదేరగా ఆ శోకమును భరింపలేని తండ్రి దశరథుడు మరణించెనని భరతుని మాటల భావము.

3. तद्वदामि त्वैवाद्य भुङ्क्ष्व राज्यमकण्टकम् ।

*. परिचयः :-
ఈ సందర్భవాక్యము ఆదికవి వాల్మీకి మహర్షి రచించిన శ్రీమద్రామాయణ మహాకావ్యము నందలి అయోధ్యాకాండలోనిది ప్రస్తుత పాఠ్యభాగమునకు आर्यपादुकाभिषेकः అని పేరు.

*. सन्दर्भः :-
వనవాసదీక్షలోయున్న శ్రీరాముని వద్దకు భరతుడు వచ్చి తండ్రి మరణించిన విషయము చెప్పగా శ్రీరాముడు గంగానది వద్ద తండ్రికి ఉత్తరకార్యములను చేసెను. ఆ మరునాడు చేయవలసిన ఉదయకార్యములను ముగించిన శ్రీరాముని సోదరులందరూ శ్రీరాముని వద్దకు చేరుకొనిరి. ఆ సందర్భమున భరతుడు శ్రీరామునితో ఈ వాక్యము పలికెను.

*. भावः :-
ఈ రాజ్యమును నేను నీకే ఇచ్చుచున్నాను. నిష్కంటకమైన ఈ రాజ్యమును నీవు అనుభవింపుము.

*. विवरणम् :-
నా తల్లి యొక్క కోరికను అనుసరించి తండ్రియగు దశరథుడు నాకు రాజ్యమును ఇచ్చెను. ఆ విధముగా ఆయన సంతృప్తిచెందెను. ఇపుడు నా ఆధీనములోని రాజ్యమునకు నీవు సమర్పించుచున్నాను. నిష్కంటకమైన ఈ రాజ్యమును నీవే అనుభవించి పాలింపుము, అని భరతుని మాటల భావము.

---

4. सत्ये लोकः प्रतिष्ठितः ।

*. परिचयः :-
ఈ సందర్భవాక్యము ఆదికవి వాల్మీకి మహర్షి రచించిన శ్రీమద్రామాయణ మహాకావ్యము నందలి అయోధ్యాకాండలోనిది ప్రస్తుత పాఠ్యభాగమునకు आर्यपादुकाभिषेकः అని పేరు.

*. सन्दर्भः :-
వనవాసదీక్షలోయున్న శ్రీరాముని అయోధ్యకు తిరిగి వచ్చి పట్టాభిషిక్తుడవు కమ్మని భరతుడు కోరెను. ఆ సందర్భమున సత్యము యొక్క గొప్పదనమును వివరించుచు శ్రీరాముడు భరతునితో ఈ వాక్యమును పలికెను.

*. भावः :- లోకమంతయు సత్యము మీదనే ఆధారపడియున్నది.

*. विवरणम् :-
రాజధర్మము సత్యస్వరూపము. ఇందులో క్రౌర్యమునకు చోటులేదు. రాజు సత్యప్రవర్తనుడైనచో రాజ్యములోని ప్రజలందరూ సత్యమార్గమునే అనుసరింతురు. లోకమంతయు సత్యము మీదనే ఆధారపడియున్నది అని శ్రీరాముని మాటల భావము.

Scanned with OKEN Scanner

5. सत्यमूलानि सर्वाणि सत्यान्नास्ति परं पदम् ।

* परिचयः :-
ఈ సందర్భవాక్యము ఆదికవి వాల్మీకి మహర్షి, రచించిన శ్రీమద్రామాయణ మహాకావ్యము నందలి అయోధ్యా కాండ లోనిది. ప్రస్తుత పాఠ్యభాగమునకు आर्यपादुकाभिषेकः అని పేరు.

* सन्दर्भ :-
వనవాసదీక్షలోనున్న శ్రీరాముని అయోధ్యకు తిరిగి వచ్చి పట్టాభిషిక్తుడవ్వ వలసినదిగా భరతుడు కోరెను. ఆ సందర్భమున సత్యము యొక్క గొప్పదనమును వివరించుచు శ్రీరాముడు భరతునితో ఈ వాక్యమును పలికెను.

* भावः :- అన్నిటికి సత్యమే మూలము. సత్యము కంటే శ్రేష్ఠమైనది లేదు.

* विवरणम् :- లోకములో సత్యమే ఈశ్వరుడు. సంపదలు సత్యమునే ఆశ్రయించును. అన్నింటికి సత్యమే మూలము. సత్యము కంటే శ్రేష్ఠమైనది లేదు అని శ్రీరాముని మాటల భావము.

---

6. एते हि सर्वलोकस्य योगक्षेमं विधास्यतः ।

* परिचयः :-
ఈ సందర్భవాక్యము ఆదికవి వాల్మీకి మహర్షి, రచించిన శ్రీమద్రామాయణ మహాకావ్యము నందలి అయోధ్యాకాండ లోనిది. ప్రస్తుత పాఠ్యభాగమునకు "आर्यपादुकाभिषेकः" అని పేరు.

* सन्दर्भः :- భరతుడు కోరినట్లుగా రాజ్యమునకు తిరిగి వచ్చి పట్టాభిషేకము చేసుకొనుటకు శ్రీరాముడు అంగీకరించలేదు. ఆ సందర్భములో శ్రీరాముని పాదుకలివ్వమని కోరుచున్న భరతుడు ఈ వాక్యమును పలికెను.

* भावः :- ఇవి లోకమునకంతకు యోగక్షేమములను కలుగజేయగలవు.

* विवरणम् :- "పూజ్యుడా ఓ రామా! నీ పాదుకలు బంగారముతో అలంకరింపబడినవి. వీటిని ఒకసారి నీ పాదములకు తొడుగుకొనుము. ఇకపై ఈ పాదుకలే లోకమునకు యోగక్షేమములను కల్గించగలవు" అని భరతుని మాటల భావము.

यक्षप्रश्नाः - 2 लघुप्रश्नाः

1) किंस्वित् गुरुतरा भूमेः ? किंस्विदुच्चतरं च खात् ?

उ. माता गुरुतरा भूमेः । पिता उच्चतरः खात् ।

2) किंस्वित् प्रवसतो मित्रम्? किंस्वित् मित्रं गृहे सतः ?

उ. सार्थः प्रवसतो मित्रम् । भार्या मित्रं गृहे सतः ।

3) किंस्विदेकपदं धर्म्यम्? किंस्विदेकपदं यशः ?

उ. दाक्ष्यमेकपदं धर्म्यम् । दानमेकपदं यशः ।

4) किं नु हित्वा अर्थवान् भवति ? किं नु हित्वा सुखी भवेत्?

उ. कामं हित्वा अर्थवान् भवति । लोभं हित्वा सुखी भवेत् ।

5) किं ज्ञानं प्रोच्यते राजन् ? कः शमश्च प्रकीर्तितः ?

उ. ज्ञानं तत्त्वार्थसम्बोधः । चित्त शम इति प्रकीर्तितः ।

6) किं स्थैर्यमृषिभिः प्रोक्तम् ? किं धैर्यमुदाहृतम् ?

उ. स्वधर्मे स्थिरता स्थैर्यम् । धैर्यं इन्द्रियनिग्रहः ।

Scanned with OKEN Scanner

निबन्धप्रश्नाः

1) यक्षप्रश्नेषु विवृतान् धर्मविशेषान् संग्रहेण लिखत ।
2) यक्षप्रश्नानां वैशिष्ट्यं विशदयत ।
3) यक्षप्रश्नेषु वर्णितान् लौकिकधर्मान् वर्णयत ।

*. कवि परिचयः :-

యక్షప్రశ్నాః అను పాఠ్యభాగము మహాభారతమునందలి వనపర్వములోనిది. द्विबाहुरपरो हरिः రెండు చేతులతోనున్న మరొక విష్ణువే వ్యాసుడు అని విష్ణురూపముగా ప్రస్తుతింపబడిన వ్యాసభగవానుడే ఈ భారత గ్రంథమును రచించెను.

व्यासं वसिष्ठनप्तारं शक्तेः पौत्रमकल्मषम् ।
पराशरात्मजं वन्दे शुकतातं तपोनिधिम् ॥

అను శ్లోకము వ్యాసుని వంశమును తెలుపును. బ్రహ్మర్షియగు వశిష్ఠుని యొక్క కుమారుడు శక్తి. అతని పుత్రుడు పరాశరుడు. ఆ పరాశరుని పుత్రుడే వ్యాసుడు. వ్యాసుని తల్లి సత్యవతి. వ్యాసుడు నీలమేఘఛాయలో ఉండుటచే కృష్ణ అని, ద్వీపమునందు పుట్టుటచే ద్వైపాయనుడనియు మొత్తముగా కృష్ణద్వైపాయనుడనియు పేర్లు కలిగెను. రాశీభూతమైన వేదవాఙ్మయమును విభజించుటచే ఈ మహర్షి వేదవ్యాసుడని పేరుపొందెను. మహాభారతము, మహాభాగవతము, బ్రహ్మసూత్రములు, 18 పురాణములు, ఉపపురాణములు మొ॥ని వ్యాసమహర్షి రచనలు. పతంజలి మహర్షి రచించిన యోగశాస్త్రమునకు వ్యాసుడు వ్యాఖ్యానమును వ్రాసెను.

*. महाभारतस्य परिचयः :-

"యక్షప్రశ్నాః" అను పాఠ్యభాగము మహాభారతమునందలి వనపర్వములోని 313వ అధ్యాయమునుండి తీసుకొనబడినది. "भारतं पञ्चमो वेदः" అని భారతమును ప్రశంసిస్తారు. వేదములో చెప్పిన సమస్త ధర్మాలు భారతంలో ఉన్నాయి. ఇది చతుర్విధ పురుషార్థములైన ధర్మార్థకామ మోక్షములను వివరించగలదు. లోకోపకారకమగు సమస్తవిజ్ఞానము ఈ గ్రంథములో నిక్షిప్తమైనది. ఇక్కడ లేనిది మరొకచోట లేదు అందుకే,

धर्मे चार्थे च कामे च मोक्षे च भरतर्षभ ।
यदिहास्ति तदन्यत्र यन्नेहास्ति न तत् क्वचित् ॥

అని భారతము ప్రసిద్ధి చెందెను. 18 పర్వములుగానున్న ఈ గ్రంథము లక్ష శ్లోకములతో కూడుకొని మహాభారత గ్రంథమని పేరుపొందెను. ప్రస్తుత పాఠ్యభాగము అరణ్యపర్వములోని

మాయాజూదములో ఓడిన పాండవులు నియమముననుసరించి ద్వైతవనములో నివసించుచుండిరి. ఒక నాడు ఒక బ్రాహ్మణుడు ధర్మరాజు వద్దకు వచ్చి యజ్ఞమునకు కావలసిన అరణిని మృగము అపహరించెనని దానిని తీసుకొనిరమ్మని ధర్మరాజు ప్రార్థించెను. పాండవులు ఆ జింకను వెదుకుచు అలసి ఒక సరస్సు వద్దకు చేరుకొనిరి. దాహముతో నున్న ధర్మరాజు నీటిని తెమ్మని నకులుని పంపెను. అతడు రాకుండుటచే క్రమముగా సహదేవ, అర్జున, భీమసేనులను కూడా పంపెను.

వారెవ్వరూ తిరిగి రాకుండుటచే చివరకు ధర్మరాజే ఆ సరస్సు వద్దకు వెళ్ళి, అక్కడ స్పృహతప్పిపడిఉన్న తన సోదరులను చూచి దుఃఖించి నీరు త్రాగబోయెను. అప్పుడు ఆ సరస్సును ఆవహించిన యక్షుడు అశరీరవాణి ఆకాశము నుండి మాట్లాడుచూ నన్ను తిరస్కరించి నీ సోదరులు నీరు త్రాగి వివశులయ్యిరి. నీవు నా ప్రశ్నలకు సమాధానమీయనిచో ఆ స్థితి నీకు కూడా కలుగునని పలికెను. అప్పుడు ధర్మరాజు యక్షుడడి-గిన ప్రశ్నలకు ఇచ్చిన సమాధానములే ఈ పాఠ్యభాగము. ఈ ప్రశ్నలను ధర్మ, వేద, యజ్ఞ సంబంధములు; శీల సంబంధములు, ఇతరములు అను విభాగములుగా పరిగణింపవచ్చును.

*. धार्मिक विषयाः :- (ధార్మిక విషయములు) :-

ధర్మమును గూర్చి యక్షుడడిగిన ప్రశ్నలకు ధర్మరాజు ఇట్లు సమాధానము చెప్పెను -

ధర్మము సూర్యుని అస్తమింపజేయును. బ్రాహ్మణులకు సత్పురుషులతో సమానమైన ధర్మము తపస్సు. క్షత్రియులకు సత్పురుషులకు వలె యజ్ఞమొనర్చుట ధర్మము. సర్వభూతములందు -దయ కలిగియుండుటయే ధర్మము - "आनृशंस्यं परो धर्मः" వైదిక ధర్మము ఎల్లప్పుడు మంచి ఫలమునిచ్చును. వైదిక ధర్మ రక్షణార్థమై బ్రాహ్మణులకు దానము చేయుదురు. धार्मिके ब्राह्मणे दानम् తన ధర్మమును తాను ఆచరించుటయే తపస్సు, "तपः स्वधर्म वर्तित्वम्" ధర్మమును ఆచరించుటకు కావలసిన ప్రధాన గుణము సామర్థ్యము. (దాక్ష్యము), ధర్మరతునకు సద్గతి లభిస్తుంది. "यश्च धर्मरतः स गतिं लभते".

*. वेद सम्बन्धिनः :- (వేద సంబంధములు) -

వేదములను అధ్యయనము చేయుటవలన మానవు-డు శ్రోత్రియుడగును - "श्रुतेन श्रोत्रियो भवति" బ్రాహ్మణులకు వేదములను అభ్యసించుటవలననే దేవత్వము సిద్ధించును. ఋగ్యజుస్సామవేద మంత్రములు యజ్ఞమునందు ఉపయోగింపబడునని చెప్పబడినది.

***. यज्ञ सम्बन्धिनः :-** (యజ్ఞ సంబంధములు) -

యాగము చేయుట క్షత్రియ ధర్మము. ప్రాణమే యజ్ఞమునకు సంబంధించిన సామము. మనస్సే యజ్ఞమునకు సంబంధించిన యజుస్సు. ఋగ్వేదమంత్రము యజ్ఞమును వరించును. ఆ ఋక్కును యజ్ఞము అతిక్రమింపదు. దక్షిణాల్లేని యజ్ఞము వ్యర్థము.

***. शील सम्बन्धिनः :-**

మనుష్యునకు ఈలోకమున శీలమును పెంపొందించు గుణములు.

మనుష్యుడు తపస్సుచే మహాత్త్వమును పొందును. వృద్ధులను సేవించుటవలన బుద్ధిమంతుడగును. "बुद्धिमान् वृद्धसेवया" పరనింద మానవులను చెడ్డవారిని చేయును. బ్రాహ్మణులకు మనుష్య భావము మరణించుట.

క్షత్రియునకు మనుష్యభావము భయము. దేవతలు, అతిథులు మొదలగువారికి పెట్టక, తాను అనుభవించక బ్రతికియున్నవాడు జీవన్మృతుడు. మనుష్యునకు ఆత్మపుత్రుడు "पुत्र आत्मा मनुष्यस्य" దైవకృతమైన స్నేహితురాలు భార్య, మానవుని జీవనమునకు ఆధారము వర్షము. అతనికి గొప్పగుణము దానము. సర్వప్రాణులయందు సమబుద్ధి కలిగియుండుట క్షమ, చేయకూడని పనులనుండి వెనుకకు మరలుటయే సిగ్గు. మనో నిగ్రహమువలన మానవులకు దుఃఖములుండవు. గర్వమును విడిచినవాడు అందరికి ఇష్టుడగును. లోభమును వదలినవాడు సుఖియగును. లోభమువలన మిత్రులకు దూరమగును. బుధము -వలన స్వర్గమునకు వెళ్ళలేదు. దారిద్ర్యము మరణము వంటిది. కోపమును విడుచుట వలన దుఃఖముండదు. ఈ విధముగా విన్నా మానవుని మనుగడను చక్కదిద్దునట్టి విషయములు గలవు.

***. इतर विषयाः :-**

माता गुरुतरा भूमेः खात् पितोच्चतरस्तथा।
मनः शीघ्रतरं वातात् चिन्ता बह्वतरी तृणात्॥

భూమి కంటెను బరువైనది తల్లి. ఆకాశముకంటే ఉన్నతుడు తండ్రి. మనస్సు వాయువుకంటే వేగముగలది. చింత గడ్డికంటే అధికమైనది. ప్రవాసమందున్న వానికి బాటసారులు మిత్రులు, ఇంటియందు భార్యామిత్రము, రోగికి వైద్యుడు మిత్రుడు. మరణించు వానికి దానమే మిత్రము.

सार्थः प्रवसतो मित्रं भार्या मित्रं गृहे सतः ।
आतुरस्य भिषङ् मित्रं दानं मित्रं मरिष्यतः ॥

అదృష్టవంతులకు ఉత్తమ గుణము సామర్థ్యము. శాస్త్రజ్ఞానమే ఉత్తమధనము. ఆరోగ్యమే ఉత్తమ లాభము. తృప్తియే సుఖము. "सुखानां तुष्टिरुत्तमा" ప్రియముగా మాట్లాడువారికి ప్రేమం కలుగుతుంది. "प्रियवचनवादी प्रियो भवति ।" ఆలోచించి కార్యములు చేయువారికి అధిక ఫలం లభిస్తుంది.

***. उपसंहारः :-** ఈ విధముగా యక్షప్రశ్నలలో ఇహపరలోకములకు సంబంధించిన అనేక విషయములు వివరించబడినవి. యుధిష్ఠిరుని ధర్మనిష్ఠకు, శాస్త్రజ్ఞానమునకు, వివేచనా శక్తికి ఇవి అద్దము పట్టుచున్నవి. ఇవి నిత్య సత్యములను బోధించుచు మానవులకు ఇహపరములలో సుఖశాంతులను కలిగించును.

सन्दर्भवाक्यानि - यक्षप्रश्नः

1) धर्मश्चास्तं नयति च सत्ये च प्रतितिष्ठति ।

* परिचयः :-
ఈ సందర్భ వాక్యము వేదవ్యాస మహర్షి రచించిన మహాభారతము నందలి వనపర్వములోని 313వ అధ్యాయము నుండి గ్రహింపబడినది. ప్రస్తుత పాఠ్యభాగమునకు "यक्षप्रश्नः" అని పేరు.

* सन्दर्भः :-
సరస్సులోని నీటిని త్రాగుటకై వచ్చిన ధర్మరాజు అచట యక్షుడు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చుచు ఈ వాక్యమును పలికెను.

* भावः :-
ధర్మమే సూర్యుని అస్తమింపచేయుచున్నది. సత్యమునందే సూర్యుడు స్థిరముగానున్నాడు.

* विवरणम् :-
యక్షుడు ధర్మరాజుతో ఎవరు సూర్యుని అస్తమింప చేయుచున్నారు? సూర్యుడు దేని యందు స్థిరముగా ఉన్నాడు? అని ప్రశ్నలడుగగా ధర్మరాజు ఈ సందర్భవాక్యములోని విధముగా సమాధానమిచ్చెను.

---

2) बुद्धिमान् वृद्धसेवया ।

* परिचयः :-
ఈ సందర్భవాక్యము వేదవ్యాస మహర్షి రచించిన మహాభారతము నందలి వనపర్వములోని 313వ అధ్యాయము నుండి గ్రహింపబడినది. ప్రస్తుత పాఠ్యభాగమునకు "यक्षप्रश्नः" అని పేరు.

* सन्दर्भः :-
సరస్సులోని నీటిని త్రాగుటకై వచ్చిన ధర్మరాజు అచట యక్షుడు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చుచు ఈ వాక్యమును పలికెను.

* भावः :-
పెద్దలను సేవించుటవలన బుద్ధిమంతుడగును.

* विवरणम् :-
దేనిచేత బుద్ధిమంతుడగుచున్నాడు అని యక్షుడు ధర్మరాజును ప్రశ్నించెను. అపుడు ధర్మరాజు ఈ సందర్భ వాక్యములోని విధముగా సమాధానమిచ్చెను.

3) अश्मना हृदयं नास्ति नदीवेगेन वर्धते ।

* परिचयः :-
ఈ సందర్భవాక్యము వేదవ్యాస మహర్షి రచించిన మహాభారతము నందలి వనపర్వములోని 313 వ అధ్యాయము నుండి గ్రహింపబడినది. ప్రస్తుత పాఠ్యభాగమునకు "यक्षप्रश्नाः" అని పేరు.

* सन्दर्भः :-
సరస్సులోని నీటిని త్రాగుటకై వచ్చిన ధర్మరాజు అశరీర యక్షుడు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చుచు ఈ వాక్యము పలికెను.

* भावः :-
రాతికి హృదయము లేదు. నది వేగము చేత వృద్ధి చెందును.

* विवरणम् :-
హృదయము లేనిదేది? వేగముచే వృద్ధిచెందునదేది? అని యక్షుడు ధర్మరాజును ప్రశ్నించెను. అపుడు ధర్మరాజు ఈ సందర్భవాక్యములోని విధముగా సమాధానమిచ్చెను.

---

4) लाभानां श्रेय आरोग्यं सुखानां तुष्टि रुत्तमा ।

* परिचयः :-
ఈ సందర్భవాక్యము వేదవ్యాస మహర్షి రచించిన మహాభారతము నందలి వనపర్వములోని 313 వ అధ్యాయము నుండి గ్రహింపబడినది. ప్రస్తుత పాఠ్యభాగమునకు "यक्षप्रश्नाः" అని పేరు.

* सन्दर्भः :-
సరస్సులోని నీటిని త్రాగుటకై వచ్చిన ధర్మరాజు అశరీర యక్షుడు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చుచు ఈ వాక్యము పలికెను.

* भावः :-
లాభాలలో శ్రేష్ఠమైనది ఆరోగ్య లాభము. సుఖాలలో ఉత్తమమైనది తృప్తి.

* विवरणम् :-
లాభాలలో శ్రేష్ఠమైనది ఏది? సుఖాలలో ఉత్తమమైనది ఏది? అని యక్షుడు ధర్మరాజును ప్రశ్నించెను. అపుడు ధర్మరాజు ఈ సందర్భవాక్యములోని విధముగా సమాధానమిచ్చెను.

Scanned with OKEN Scanner